
# చంద్రముఖి

## చక్కిలం విజయలక్ష్మి



ఒక సీత...

ఒక సావిత్రి...

ఒక సుమతి...

ఒక చంద్రమతి...

ఇన్ని పేర్లెందుకు!?...

ఆడది. చాలు.

సరిపోతుంది.

స్త్రీ ఆకృతి మూసలో కన్నీళ్లు నింపి కరదు గట్టిస్తే ఆమె ఆడది. పవిత్రత, త్యాగశీలత, మట్టీ మశానం వగైరా మంటల్లో కాలిస్తే స్త్రీ ఆకృతిలో మిగిలిపోయిన బూడిద పేరు ఆడది. ఆమే సీత, సావిత్రి, సుమతి వగైరా వగైరా.

నదులు ప్రవహిస్తూనే వుంటాయి. అగ్ని కాలుస్తూనే వుంటుంది. కాలం సాగుతూనే వుంటుంది. ఆడది ఏడుస్తూనే వుంటుంది. ఏడవటం ఆడదాని హాబీ. నవ్వితే ఆమెకు జబ్బు చేస్తుంది. ఏడవకపోయినా అంతే. అందుకే ఆమె ఎప్పుడూ ఏడుస్తుంది. ఆరోగ్యంగా వుండేందుకు, ఆడది అనిపించుకునేందుకు.

నిజానికి ఆడదానికి ఏడ్వటం తెలీదు. నవ్వుతూ పువ్వులా ఎదుగుతుంది. నవ్వుల పువ్వులు పంచుతుంది. ఆమెలోని ఈ అసహజ లక్షణాలకు ఆశ్చర్యపోతాడు పురుషుడు. చిరాకుపడ్తాడు.

---

**కథల పోటీలో మొదటి బహుమతి**

**రూ. 2,500/- పొందిన కథ**



ఆమెను ఉద్ధరించ పూనుకుంటాడు. నీవు నవ్వులో కంటే కోపంలో అందంగా వుంటావంటాడు. నీ కన్నీళ్లు తియ్యగా వుంటాయంటాడు. సినిమాలో బరువైన పాత్రలా బాధలో నీవు గ్లామరస్‌గా కనిపిస్తావంటాడు. అందమైన అశ్రువులు లేకపోతే నీ కళ్లకు మెరుపే లేదు పొమ్మంటాడు.

చివరి అస్త్రంగా కష్టాలు ప్లస్ కన్నీళ్లు ఈజ్ ఈక్వల్ టు పవిత్రత అండ్ పాతివ్రత్యం. ఆ తర్వాత నీ ఇష్టం అంటాడు.

ఆ అందమైన మోసాన్ని అమాయకంగా నమ్ముతుంది ఆడది. కష్టాలు, కన్నీళ్ల లేపనాలతో గ్లామర్ పెంచుకుని బరువైన పాత్రను పోషించేందుకు సంతోషంగా సిద్ధపడ్తుంది. అందుకే పవిత్ర భారతదేశం పతివ్రతల లిస్టునలా పెంచుకుంది. వారి కన్నీళ్ల నదులతో అలా సస్య శ్యామలమయింది. వారి పవిత్రతా బలంతో పటిష్టమైన హిమాలయాల గోడలు లేపుకుంది.

దేశానికి పవిత్రత నాపాదించిన పుణ్యవతులలో చంద్రమతి ఒకత్తి. భర్త ఆమె నమ్ముకున్నాడు. ఆమె సామ్రాజ్ఞి. సంపన్న. అందువల్ల చరిత్ర కెక్కింది. ఈమె కూడా చంద్రమతి. కానీ నిరుపేద. నిస్సహాయ. అందుకే కన్నీళ్ల క్వాలిఫికేషన్ వున్నా, చరిత్ర కెక్కవలసిన వైచిత్రి వున్నా మూడో చెవిని పడకుండా ఆ కొంపలో మగ్గిపోతోంది. అమ్ముకుంటూన్న భర్తకు ఆనాటి చంద్రమతే ఎదురు తిరగలేదు. తిరగబడలేదు. ఇక ఈ మందమతి ఏం చేస్తుంది? అందుకే...

గాటికి కట్టేసిన ఆవు, ఆకలితో అల్లాడుతూ గుంజచుట్టూ గింజుకుంటూ తిరిగే లేగదూడను చూసినట్లు గుండెలనిండా పాలకుండలున్న చంద్రమ్మ కుక్కిమసంచంలో ఆకలితో ఏడుస్తూన్న బిడ్డను చూస్తోంది.

ఆ చంద్రమతి మొగుడు పెళ్లాన్ని అమ్ముకున్నాడు. ఈ చంద్రమతి మొగుడు అంతకంటే విలువైన దాన్నే అమ్ముకున్నాడు. ఈ దేశంలో తండ్రులు తమ బిడ్డలకు ఝన్సీ లక్ష్మీబాయి పేరు పెట్టరు. రాణీ రుద్రను పేరు అంతకన్నా పెట్టుకోరు. తాము కార్చిన కన్నీళ్లలో తామే మునిగి మరణించిన (ఇలా అంటే బాగుండదేమో. 'కీర్తి' శేషులయిన) సీత, సావిత్రి, ద్రౌపతి, చంద్రమతి... ఈ పేర్లంటే తండ్రులకు ఫ్యాన్సీ. వాళ్లలా తమ కూతుళ్లా కన్నీటి ఉప్పెనలో కొట్టుకుపోయి తమకు ఘనమైన కీర్తి మిగల్చాలనే క్రూరమైన ఆకాంక్ష. అందుకే ఆమెకు చంద్రమతి అని పేరుపెట్టుకున్నాడు తండ్రి. ఆమె చంద్రమతి మరి. అందుకే భర్త తన ప్రాణాలకన్నా విలువైన దాన్నమ్ముకున్నా ఏమి అనలేదు. అనదు. అనకూడదు.

ఒకరోజు ఉదయం చంద్రమ్మ బిడ్డకు పాలిస్తోంది. పెళ్లయిననాటి నుండి అనుభవించిన కష్టాలు, కన్నీళ్ళు పేదరికం, భర్త నిరంకుశత్వం బిడ్డను ఒళ్లోకి తీసుకుని పాలిచ్చిన క్షణంలో మరచిపోగలిగింది చంద్రమ్మ. గుండెల్లో తన్నుకుంటూన్న మాతృమమకారం ఓపలేనంత మధురంగా వుంది ఆమెకు. ఈ వరాన్నివ్వడానికేనా దేవుడు అన్ని పరీక్షలు పెట్టింది అనుకుంది. ఆ పరీక్షలు పెట్టిన బాధకంటే ఈ వరం ఇచ్చిన ఆనందం ఎన్నోరెట్లు ఎక్కువనిపించింది. ఆమె వెలితి బ్రతుకులో ఏదో నిండుదనం వచ్చినట్లయింది. మోడు చిగిరించినట్లూ, విషం అమృతమయినట్లూ అనిపించింది. తన బిడ్డకు పాలిచ్చేందుకు తను ఎన్ని కష్టాలైనా భరిస్తుంది. చుట్టూ మంటలు పెట్టినా తన బిడ్డకు పాలిస్తూ అలాగే వెయ్యేళ్లు జీవించమన్నా జీవిస్తుంది అనుకుంది.

బిడ్డకు పాలిస్తూంటే మేరు పర్వతం తన ముందు తలవంచి నిలిచినట్లుందామెకు. సముద్రం తన పాదాలను కడుగుతూ పిల్లకాలువలా పారుతున్నట్లుంది. ఆకాశం నక్షత్రాలను దోసిటపట్టి మోకాళ్ల మీద కూచున్నట్లుంది. దేవతల తల్లిలా, అమృతవల్లిలా అనుభూతి పొందిందామె. గర్వంతో ఆమె నిలువెల్లా పులకలు కలిగాయి.

"ఎప్పుడ్జూసిన పిల్లాణ్ణే చంటికేసుకుని కూసోడమేనా? లే. లేసి తయారుగా" అన్న మాటలకు పులికిపడి చూసింది చంద్రమ్మ.

"ఎక్కడికి?" చంద్రమ్మ కాస్త చదువుకుంది. ఆమె మాటలోనే కాదు, మనసులో కూడా ఆ సంస్కారం కనిపిస్తుంది.


ఆంధ్రా హెరాల్డ్ రాబిన్స్

చందు సోంబాబు

# పరమహంస

వివరాలు త్వరలో




దండగ

"మీ స్టేషన్లో ఉన్న నాల్గు గడియారాలు... నాల్గు రకాల టైమ్‌ను చూపిస్తున్నాయ్?" అన్నాడు స్టేషన్ మాస్టర్‌తో కోపంగా ప్రశాంత్.

"ఒకే టైమ్ చూపిస్తే... నాలుగు గడియారాలెందుకు దండగ.." వెంటనే బదులిచ్చాడు స్టేషన్ మాష్టర్

—జోకర్ (హైదరాబాద్)

"నీయమ్మ మొగుడి దగ్గెరకి. సెప్పింది సెయ్యాళ అంటే ఎదవ ప్రశ్నలు"

చంద్రమ్మ కష్టాలన్నీ ఒక ఎత్తు. భర్త నోరు ఒక ఎత్తు. దానికి వణికిపోతుంది చంద్రమ్మ. లొంగిపోతుంది.

"బాబు... పాలు..."

"ఇచ్చిన కాడికి సాల్లే. పద"

"ఒక్క నిముషం..." బెదురుగా అంది.

"బుంకులలేని తల్లివి. ఎన్ని మూనెల పాలిస్తవే పిల్లగానికి? నడు" ఈడ్చినంత పనిచేశాడు భీముడు.

ఆ విసురుకు పిల్లాడి నోట్లోంచి బలవంతంగా లాగినట్లయింది. వాడు గుక్కపట్టి ఏడ్వసాగాడు. అయినా భర్త నోటికి భయపడి పిల్లాణ్ణి ఎత్తుకుని లేచి నిలబడింది చంద్రమ్మ.

"వాడుండనీలే నీవు రా"

"వాడొక్కడూ..."

"కుక్క ఎత్తుకుపోదులే. పెద్దికి సెప్దం"

భార్యాభర్తలిద్దరూ బయటికి వచ్చారు.

"పెద్దీ కొంచెం పిలగాన్ని జూస్తుందు. ఇప్పుడే ఒస్తం" బయట నులక మంచంమీద కూర్చున్న పక్కింటి ముసిల్దాని కప్పగించాడు భీముడు.

ఇంటిముందు కారు ఆగివుంది. వెనుకసీట్లో భీముడు వంట చేసే ఇంటి యజమాని ధీరేంద్రబాబు కూర్చుని వున్నాడు.

కారు దగ్గరకు వెళ్లిన చంద్రమ్మ ఆయనకు నమస్కారం పెట్టింది. ఆయన ఎప్పట్లా నిర్లక్ష్యంగా తల వూపలేదు. ఎంతో ఆప్యాయంగా ప్రతి నమస్కారం చేశాడు.

భీముడు ముందు సీట్లో డ్రైవర్ పక్కన కూర్చుని తన పక్కన భార్యకు చోటిచ్చాడు.

కారు బయల్దేరింది.

చంద్రమ్మకు ఏమీ అర్థం కాలేదు. తనవెక్కడికి తీసికెళ్తున్నారు? ఎందుకు తీసికెళ్తున్నారు? ఆమెకు పెళ్లికి పూర్వం పుట్టింట్లో చదివిన కథలు జ్ఞాపకం వచ్చాయి. తన



## హత్య

యాభైయవ పెళ్ళి రోజుని ఘనంగా జరుపుకొంటోంది ఓ జంట.

"ఈ యాభై సంవత్సరాలలో మీ ఆయనకు విడాకులివ్వాలని ఎప్పుడైనా అన్పించిందా!" అని అడిగాడో దూరపు చుట్టం వృద్ధ యువతిని.

"లేదు! హత్య చెయ్యాలని మాత్రం అన్పించింది!" వెంటనే బదులిచ్చింది ఆమె.

—జోకర్ (హైదరాబాద్)

యవ్వనం, అందం, భర్తక్రూరత్వం, నిరంకుశత్వం జ్ఞాపకం వచ్చాయి. అతని వ్యసనం జ్ఞాపకం వచ్చింది. భయంతో వణికిపోయిందామె.

డబ్బు... డబ్బు కోసం... తన భర్త... తనను...

ఆమెకు భయంతో ముచ్చెమటలు పోశాయి.

కారు తలుపు తీసుకుని కిందికి దూకేయాలనిపించింది. తన గొంతుతనే పిసుక్కోవాలనిపించింది.

ఆమె ఆలోచన, ఆందోళన సాగుతూండగానే కారు వచ్చి ఓ నర్సింగ్‌హోం ముందు ఆగింది.

అక్కడి వాతావరణం చూసి చంద్రమ్మ ఆందోళన కొంచెం వుపశమించింది.

తను భయపడింది మాత్రం కాదు.

శాంతిగా నిట్టూర్చింది చంద్రమ్మ.

అది కాకపోయాక మరేదైనా ఫరవాలేదు.

చంద్రమ్మను రకరకాల పరీక్షలు చేశారు. యజమాని దగ్గరుండి శ్రద్ధగా మరీ పరీక్షలు పర్యవేక్షించాడు.

ఎందుకు!?!

ఎందుకు!?!

ఎందుకు!?!

చంద్రమ్మ ఎవరినీ అడగలేదు. అడిగినా చెప్పేవాళ్ళు లేరు.

డాక్టర్ ధీరేంద్రబాబుకు చెప్పాడు. చంద్రమ్మకు ఎలాంటి జబ్బూలేదు. సంపూర్ణ ఆరోగ్యవంతురాలు.

ధీరేంద్రబాబు సంతృప్తిగా నిట్టూర్చాడు.

డాక్టర్ ఏవో టానికులు రాసిచ్చారు.

దారిలో యజమాని డబ్బిస్తే డ్రైవర్ వెళ్లి మందుల షాపులో కొనుక్కువచ్చాడు. ధీరేంద్రబాబు అవి ఎప్పుడెప్పుడు ఎలా వాడాలో వివరంగా, ఓపికగా చెప్పాడు చంద్రమ్మకు.

తల వూపింది చంద్రమ్మ.

ఆమె కర్థం కాలేదు. తనకు జబ్బు లేమీ లేకపోవటం ఏమిటి!? తనకు ఏదైనా జబ్బు వున్నట్లు భర్తకు చెప్పనేలేదే! భర్త యజమాని దగ్గరుండి తన ఆరోగ్యాన్ని పరీక్ష చేయించట మేమిటి? టానికులు కొనివ్వ టమేమిటి?

తను చిక్కిపోయిందా? తన ఆరోగ్యం గురించి భర్త ఆందోళన పడ్డాడా? యజమానికి చెప్పుకున్నాడా? ఆయన...

ఊహూ. తన భర్తలో అంత సున్నితత్వం వుందంటే నమ్మకలేకపోయింది చంద్రమ్మ.

ఆమె ఆలోచనలో వుండగానే ఇల్లు వచ్చేసింది. చంద్రమ్మ, భీముడు దిగారు.

"చెప్పి... తర్వాత తీసుకురా" అన్నాడు యజమాని.

"చిత్తం" వినయంగా అన్నడు భీముడు.

కారు కదిలిపోయింది.

మళ్లీ అనుమానం తలెత్తింది చంద్రమ్మలో.

గొప్పవారు నంజుకునే పచ్చళ్లు కూడా నేతితో పెట్టుకునేవారు. తన ఆరోగ్యం పరీక్ష చేయించి మరీ...

ఆ తర్వాత ఆలోచించలేక పోయింది చంద్రమ్మ.

లోనుండి పసివాడి ఏడ్పు. ఆమె ఆలోచనల్ని చెదరగొట్టింది. పరుగున లోపలికి వెళ్లింది. పక్కింటి ముసల్ది సముదాయిస్తోంది. ఆకలితీరని పిల్లాడు ఆరడిగా ఏడుస్తున్నాడు.

పొయ్యిమీద ఎసరు పెట్టానంటూ ముసల్ది వెళ్లిపోయింది.

పిల్లాణ్ణి పాలకేసుకోబోతున్న చంద్రమ్మ భీముడి అరుపుకి వులికిపడింది.

"ఆగు"

ప్రశ్నార్థకంగా చూసింది.

"ఇదే చెప్తున్న. మళ్లీ నేను చెప్పేవరకు పిల్లాడికి పాలిచ్చేందుకు ఈల్లేదు. ఇచ్చినావో నన్ను సంపుకు తిన్నంత ఒట్టు"

నిర్ఘాంతపోయింది చంద్రమ్మ. నిశ్చేష్ట అయింది.

కన్న తల్లే కడుపులో పొడిచినట్లయిందామెకు.

కన్నబిడ్డే కామించినట్లయిందామెకు.

అంతకంటే అన్యాయంగా, క్రూరంగా అనిపించిందామెకు.

సెల ఏటిని ఎడారిగా మార్చుకొమ్మంటున్న భర్తను కారణం అడగలేదు చంద్రమ్మ. చెప్పనూలేదు భీముడు.

ఆ తర్వాత తెలిసింది.

భీముడి యజమాని ధీరేంద్రబాబుకు పెళ్లయిన పదిహేనేళ్లకు అపురూపంగా కొడుకుపుట్టాడు. అయితే కాన్పులో భార్య రాజేశ్వరికి ఏదో విషజ్వరం సోకింది. ప్రాణాపాయం తప్పిందిగానీ కొన్నాళ్లవరకూ శిశువుకు పాలివ్వవద్దని డాక్టర్లు సలహా ఇచ్చారు. బిడ్డకు డబ్బాపాలు పడలేదు. తల్లిపాలు కావలసి వచ్చాయి. ఆ వేటలో చంద్రమ్మ బలిపశువయింది. చంద్రమ్మ ఆరోగ్యవంతురాలని సర్టిఫికేట్ లభించాక ఆమె పాలిప్పించేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ఆమెకు బలమైన ఆహారానికి; టానికులకు బాగా డబ్బిస్తున్నారు. చంద్రమ్మ బిడ్డ కోసం పాలడబ్బాలు తీసిస్తున్నారు. ముఖ్యంగా తల్లి పాలమ్ముతున్న భీముడికి దండిగా ముడుపు కడ్తున్నారు.

భీముడు తాగుడుకు బానిస. అలాకాని పక్షంలో తన బిడ్డనోటి దగ్గరి పాలను అసలమ్ముకునే వాడే కాదు. పాలతోపాటు భార్యబలానికి, కొడుకు పాలకు వుపయోగపడవలసినవి కూడా అమ్ముకునే స్థితికి దిగజారేవాడూ కాదు. చివరకు మిగిలింది చంద్రమ్మకు భీముడు యజమాని ఇంటినుండి తెచ్చే మిగిలిపోయిన ఆహారపదార్థాలు. పిల్లాడికి ఇళ్ల సందులో దొరికే పావుశేరు నీళ్లపాలు. ఆ పాలు పడలేదో ఏమో పిల్లాడికి విరేచనాలు మొదలయ్యాయి. కడుపులో ఆకలీ, ఆరాటంతో పిల్లాడు ఏడ్పే వూపిరిగా బ్రతకసాగాడు.

* * *

చంద్రమ్మ ఏడుస్తున్న బిడ్డకేసి చూసింది.


ఆకలి అనారోగ్యం అవి తెచ్చిన అపహాసం. ప్రయోగశాలలో ఎముకలను పేర్చి ప్రాణం పోసే ప్రయత్నం విజయవంతమై నట్లున్నాడు పిల్లాడు.

ఏడ్పుతో వంకర్లు పోతున్న ఆ ఎండిన చిన్ని పెదాలు 'అమ్మా, ఆకలి' అని దీనంగా అంటున్నట్లున్నాయి. కన్నీళ్లు కూడా రాని ఆ ఎండమావుల్లాంటి కళ్లు, తల్లి పైటలోకి ఆశగా చూస్తున్నట్లున్నాయి.

ప్రాణాలయినా పాలుగా పోసి బ్రతికించుకోవలసిన తల్లి అయివుండీ నిస్సహాయంగా కుమిలిపోతోందామె. మనిషెత్తు కొవ్వొత్తిలా కాలిపోతోందామె.

'నా తండ్రీ! నా కన్నీళ్లతో నీ కడుపు నిండగలిగితే నా రక్తాన్నంతా కన్నీళ్లుగా మార్చి నీ కడుపు నింపనా'

వ్యాపారి



చంద్రమ్మ కన్న హృదయం కరిగి కాలువలై పారుతోంది, కన్నీరుగా.

దఢేలున వాకిలి తెరుచుకుని వచ్చాడు భీముడు.

"నీయమ్మ ఇంకా అట్లానే వుండవా! లే లేసి తయారుగా" ఏడ్పు ముఖంతో వున్న పెళ్లాన్ని గద్దించాడు.

నెమ్మదిగా లేచి నిలబడింది చంద్రమ్మ.

"మొగుడు జచ్చిన ముండదానిలా ఎప్పుడు అట్లా ఏడ్చి సస్తావెందుకూ? అంత గొప్పోళ్ల బిడ్డకు పాలిచ్చేటందుకు ఏ జన్మలోనో పుణ్యం చేస్కుని వుండాల" ఆ పుణ్యాన్ని నేను కాబట్టి నీకు దక్కేలా చేస్తున్నానన్నంత ధీమాగా అన్నాడు భీముడు.

ఏ జన్మలోని పుణ్యం సంగతేమోగానీ ఎన్ని జన్మల పాప ఫలమో గుండెలనిండా పాలుంచుకునీ కన్న బిడ్డకు గుక్కెడు పాలివ్వకోలేక పోతున్నాను అనుకుంది చంద్రమ్మ.

చీర సర్దుకుని, జుట్టు గోళ్లతో వెనక్కు తీసుకుని తయారయింది. మొగుడి వెంట బయటికి నడవబోతూ మంచంలోని పిల్లాడి కేసి చూసింది.

తన సంగతి పట్టించుకోకుండా కోకిల గుడ్లను పొదుగుతున్న తల్లి కాకి కేసి పిల్లకాకి చూసినట్లనిపించింది చంద్రమ్మకు కొడుకు చూపు.

మొగుడు ఇంట్లో వుండగానే మాయపుచ్చి ప్రియుడి దగ్గరకు వెళ్తున్న వ్యభిచారిణిలా సిగ్గుపడిపోయింది చంద్రమ్మ, కొడుకుని చూసి చటుక్కున ముఖం చాటు చేసుకుంది.

ఈ ప్రపంచంలో డబ్బంత చెడ్డదీ, మళ్లీ డబ్బంత మంచిదీ మరోటి లేదేమో! డబ్బు లేనందుకే ఓ తండ్రి డబ్బు కోసం కన్న బిడ్డను కాదని వాడి పాలు పరాయి బిడ్డకు ఇప్పిస్తున్నాడు. అదే డబ్బు వున్నందుకే తన భార్య పాలు పడికి రాకపోయినా పరాయితల్లి పాలు కొనుక్కుని తన బిడ్డడు ప్రాణం పోసుకుంటున్నాడు మరో తండ్రి. డబ్బు లేకపోయినా ప్రేమ వుంది అని గర్వపడే పేదవారిని డబ్బు వెక్కిరించి నట్లనిపించింది చంద్రమ్మకు.

"పెద్దీ, పిల్లగాడుండడు లోపల. కొంచెం జూడు. ఇప్పుడే ఒస్తం" భీముడు యథాప్రకారం ముసల్దానికి చెప్పాడు.

"అలు మొగుండ్ల సికార్లు ఎక్కువైనయ్. ఏంది కత?" ముసిముసిగా నవ్వింది ముసిల్ది.

నవ్వి ముందుకు నడిచాడు భీముడు.

చంద్రమ్మ అనుసరించింది.

* * *

"వచ్చావా చంద్రమ్మా! రా. నీ కోసం బాబు ఒకటే ఏడుపు" అమృత భాండాన్ని చూసినంత ఆనందంగా ఆహ్వానించింది రాజేశ్వరి.

తల వూపి ఉయ్యాల వున్న గదిలోకి వెళ్లబోయింది చంద్రమ్మ. రాజేశ్వరి తటపటాయిస్తూ అంది "కాస్త... నీళ్లతో శుభ్రం చేసుకో"

నిజమే గొప్పోళ్లలా పన్నీట స్నానమాడి, పౌడర్లు పులుముకుని, పూటకో వలువ జత కట్టుకునే తాజా బ్రతుకులు కావు తమవి. మాగిన బట్టలతో చెమట కంపు కొట్టేమురికి మనుషులు.

బాత్ రూంలోకి వెళ్లి చల్లని నీళ్లతో రొమ్ముల్ని శుభ్రం చేసుకుని వచ్చింది చంద్రమ్మ.

ఉయ్యాల్లో ఏడుస్తూన్న పసివాడు చంద్రమ్మను చూడగానే ఏడ్పుమాని కేరింతలు కొట్టసాగాడు.

పిల్లాణ్ణి అందుకుని నేలమీద కూచుని జాకెట్టు పక్కకు తొలగించింది చంద్రమ్మ. ఆమె నోటి కందించేలోపలే ఆత్రుతగా రొమ్ము కోసం వెతుక్కుంటున్నాడు. తన ప్రాణాల్ని నిలిపే అమృతధారల కోసం ఆబగా నోరు చాపుతున్నాడు.

ఆ పసి పెదాలు తగలగానే ఆమె గుండెల్లోన్ల మాతృమమత పొంగులు వారింది. చేపులు దేరింది. పాలు ఉప్పెనే అయ్యాయి.

పావురాయి రెక్కంతటి మెత్తటి చేతితో ఆ అమృతభాండాన్ని తడుముతూ కళ్లు మూసుకుని తృప్తిగా పాలు తాగుతూన్న ఆ పసివాణ్ణి చూసి ఆ తల్లి హృదయం ఆర్ద్రమయింది. చేతితో మృదువుగా తల నిమురుతూ "నా తండ్రీ, నా కడుపున పుట్టిన నేరానికి నా బిడ్డ నా పాలకు దూరమయ్యాడు. నీవైనా కడుపు నిండా పాలు తాగి నీ తల్లి కడుపు కోత మాన్చు" అనుకుంది.

డబ్బులేని తమ కడుపున పుట్టిన కొడుకుమీద జాలి కలిగినా డబ్బున్న ఈ బిడ్డమీద అసూయ కలుగలేదు చంద్రమ్మకు. తల్లిపాలు లేక అల్లాడే పిల్లాడి తల్లిగా రాజేశ్వరి బాధ ఆమె తల్లి మనసు అర్థం చేసుకోగలదు. తనలా రంపపు కోతకు మరో తల్లి గురి కావటం ఆమె మాతృహృదయం భరించలేదు.

పిల్లాడికి పాలివ్వటం ముగించి ఊయలలో పడుకోబెట్టాండగా రాజేశ్వరి ఆ గదిలోకి వచ్చింది.

"చంద్రమ్మా! నీ రుణం ఎలా తీర్చుకోవాలో అర్థం కావటంలేదు. మా బిడ్డకు — కాదు కాదు— మాకు ప్రాణం పోస్తున్నావు" అంది.

తల వంచుకుని మౌనంగా నిలబడింది చంద్రమ్మ.

తన కృతజ్ఞతకు చంద్రమ్మ ఆర్ద్రం కాకపోవటం గమనించింది రాజేశ్వరి.

"నీ బాధ నాకు తెలుసు. కానీ... నా బిడ్డకు డబ్బా పాలుపడలేదు. తప్పనిసరిగా తల్లిపాలు కావలసి వచ్చా యి. నీ బిడ్డకు డబ్బాపాలు బాగా పడ్డాయని చెప్పాడు భీముడు..."

చంద్రమ్మ కళ్లెత్తి రాజేశ్వరి కళ్లలోకి మూగగా చూసింది. భీముడి మాటలు నమ్ముతున్నారా అమ్మా? అన్న ప్రశ్న వుంది ఆ చూపులో.

"నీ బిడ్డకు ఏలోటూ రాకుండా చూసుకో. ఖర్చు పెట్టుకునే పూచీ మాది" రాజేశ్వరి అభిమానంగా మనస్ఫూర్తిగా అంది.

మళ్లీ మౌనంగా, దీనంగా చూసింది చంద్రమ్మ.

ఆమె మౌనంలో భాషకందని ఏదో భావం తోచింది రాజేశ్వరికి. ఏదో చెప్పాలనుకుంటున్నట్లూ అనిపించింది.

"ఏమిటి చంద్రమ్మా? చెప్పు"

'నాకీ శాపం నుంచి విముక్తి కలిగించండమ్మా. నన్నీ శిక్ష నుంచి విడుదల చేయించండి. నా బిడ్డకు ప్రాణం పోసుకోనివ్వండి' చెప్పింది చంద్రమ్మ. కానీ ఆమె గుండెలోని భావం పెదాలవరకూ కూడా రాలేకపోయింది. భర్తవేసిన ఒట్టు ఆమె నోటిని కుట్టివేసింది. కట్టడి చేసింది.

ఎవరికి చెప్పుకుని ఏం లాభం? కనీసం... కనీసం ఈ



### బేరం

"వాడెవడో కేవలం వంద రూపాయలిస్తానన్నాడని ఈ హత్య చేశావా?" గదమాయించాడు ముద్దాయిని జడ్జి.

"ఏం చేయమసార్! అక్కడికీ కనీసం రెండు వందలన్నా ఇమ్మని అడిగా! బేరం కుదర్లేదు వాపోయాడు ముద్దాయి.

—జోకర్ (హైద్రాబాద్)

కోడాల కోడాల
కొడుకు పెళ్లాము
వివరాలు
త్వరలో



ఖర్చు

"ఇంట్లో నీ భార్య సిగరెట్లు త్రాగనిస్తుందా?" అడిగాడు ఉదయ్.

"త్రాగనిస్తుంది కానీ.. నేను కాల్చినపుడల్లా.. తనకీ ఒకటివ్వమని అడుగుతుంది. అనవసరంగా ఖర్చెందుకని నేనే మానేసా?" బదులిచ్చాడు నిరంజన్.

—జోకర్ (హైదరాబాద్)

బిడ్డ అయినా...

చంద్రమ్మ మౌనంగానే శలవు తీసుకుంది.

* * *

"నే వొస్తాగాని నీవింటి కెల్లు"

దారిలోనే వదిలేసి వెళ్లిపోయాడు భీముడు... బహుశా చేతిలో డబ్బులు పడివుంటాయి... కల్లు పాకకేసి.

బరువుగా అడుగులేస్తూ నడుస్తున్న చంద్రమ్మ ఒకచోట అనాలోచితంగా ఆగిపోయింది అక్కడ...

ఓ చెట్టుకింద, ఓ బిక్షుకి. ఆమె ముందు పరచిన చింకిపాతల పొత్తిళ్ల నడుమ ఓ మురికి కుప్పలాంటి బిడ్డ. ఆ బిడ్డ ఆచ్ఛాదనలేని గుండెల మీద పొట్టమీద నాలుగైదు నాణేలు... ఐదు పైసలవి, పది పైసలవి ఇందులో పెద్ద విశేషం లేదు. అందుకని ఇందుకుకాదు చంద్రమ్మ ఆగింది. అక్కడ ఆమెకేదో అసహజంగా కనిపించింది. ఏమిటది? ఏమిటది? ఏమిటి?

చాలాసేపు ఆలోచించాక గుర్తు వచ్చిందామెకు.

ఆ బిడ్డ పక్కన మరో బిడ్డ వుండాల.

కవల పిల్లలు వాళ్లు.

తల్లి రోజూ ఆ పిల్లల్ని చూపి అడుక్కోవటం చంద్రమ్మ వస్తూపోతూ గమనిస్తూనే వుంది. మరి... ఈ రోజు... మరి... మరో బిడ్డ?

"ఇంకోబిడ్డ ఏమయింది?"

ఆ పేద తల్లి కళ్లలో కన్నీళ్లకు కూడా కరువొచ్చినట్లుంది.నిస్తేజమైన కళ్లతో చెప్పింది "లేదు రేత్రి పోయ్యింది"

గుండెను ముల్లుతో కెలికినట్లు కలుక్కుమంది చంద్రమ్మకు. చాలాసేపు విభ్రాంతపోయినట్లుగా నిలబడిపోయింది. "పాలు లేకనా?" అంది చివరకి.

కాదన్నట్లు అడ్డంగా తలవూపిందామె. ఆమె అలా తల వూపగానే చంద్రమ్మ ఆవేదనలోంచి క్రమంగా ఓ ఆలోచన జనించింది. ఆ ఆలోచన వచ్చినందుకు సిగ్గు కలిగినా సంతోషం కూడా కలిగింది మరోవైపు.

"పిల్లలిద్దరికీ నీవే పాలిచ్చేదానివా?" అడిగింది.

తల వూపింది ఆ తల్లి.

"ఇద్దరికీ సరిపోయేవా?" ఆతృత.

"సరిపొయ్యేయి తల్లీ. లేకపోతే గొప్పోల్ల మల్లె పాలు కొనుక్కోని శాపనికి అయితదా? బిడ్డలకు పాలుండయ్. నాకే... అన్నం లేదు"

భీముడు తెచ్చే ఆహారం కళ్లముందు కదిలింది చంద్రమ్మకు.

"అన్నం పెడ్తే ఒక బాబుకు పాలివ్వగలవా?"

అంతకంటేనా! అన్నట్లుగా చూసిందామె.

* * *

ఇద్దరూ ఇంటిదాకావచ్చారు. తవొచ్చేసరికి. మామూలుగా వినిపించే బాబు ఏడ్పు వినిపించలేదు చంద్రమ్మకు.

ముసల్ది ఎత్తుకు వెళ్లిందా?

నిద్రపోతున్నాడా?

ఆకలికో, అనారోగ్యానికో సొమ్మసిలి...

ఒక్క వుదుటున వాకిలి తోసుకుని లోనికి వచ్చింది చంద్రమ్మ. ఆమె అనుకున్నవేమీ జరగలేదు. పిల్లాడు ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. ఎప్పుడు ఆకలిగా, ఆరాటంగా, అసంతృప్తిగా వుండే వాడి ముఖకవళికలు పూర్తిగా మారిపోయాయి.

'కారణం ఏదైతేనేం, నీవు నా నోటి దగ్గరి పాలు తీసేయ గలిగావు గానీ నేను నీ నోటి దగ్గరి కూడు తీసేయలేనమ్మా' తల్లి కడుపు కాల్చుకునే అవసరం తప్పించిన తృప్తి వుంది వాడి ముఖంలో. *

